# TELANGANA PADA NIGANTUVU

*A collection of by degree students*

తెలంగాణ పదకోశాన్ని విద్యార్థినుల ప్రాజెక్ట్ వర్క్ ద్వారా సేకరించి ఒక గ్రంథం తయారు చేయాలనే తలంపు చాలా ఉత్కృష్టమైనది. అందుకు శ్రీమతి అలివేణి గారు అభినందనీయులు. భావితరాలకి ఎంతో ఉపయుక్తమైనది. తెలుగు భాషా పరంగా మహిళలు తెలంగాణలో చేసిన, చేస్తున్న కృషిని బహుముఖాలుగా ముందుకు తీసుకు వెళ్ళటానికి ఈ ప్రయత్నం ఒక మైలు రాయిగా నిలుస్తుందటంలో ఏమాత్రం సందేహం లేదు. తెలంగాణలో ఉన్న వివిధ జిల్లాల భాషా వైవిధ్యాన్ని ఈ గ్రంథం ప్రతి ఫలిస్తుందనుకుంటాను. అలివేణి గారు ఇటువంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేయగలుగుతారని ఆశిస్తున్నాను.

**డా॥ డి. చక్రపాణి** *Retd. IAS*

*చైర్మన్, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల, ఓ.యూ క్యాంపస్, హైదరాబాద్*

ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాలలో చదువుతున్న ప్రథమ, ద్వితీయ, తృతీయ విద్యార్థినులను కళాశాల తెలుగు అధ్యాపకురాలు ఎం. అలివేణి ప్రతి సంవత్సరం ఏదో ఒక ప్రయత్నాన్ని మొదలుపెట్టి దానికోసం ఎంతో చొరవ తీసుకొని, పిల్లలను ప్రోత్సహిస్తూ వినూత్న కార్యక్రమాలను చేయించడం జరుగుతుంది. ఉద్యోగరీత్యా మాతృభాష అయిన తెలుగును మరిచిపోతున్న సమయంలో, మన భాషను, కాపాడుకోవాలనె దృక్పథంతో సుమారు 500 మంది విద్యార్థినిలచేత కనుమరుగవుతున్న తెలంగాణ మాండలిక తెలుగు పదాలను సేకరింపజేసి ఒక దగ్గర కూర్చి రాబోయే తరాలకు నిఘంటువు రూపంలో అందజేయాలనే తపన పట్టుదలతో చేసిన దాదాపు 8 వేల నుండి 10,000 లో పదాలతో ఈ 'తెలంగాణ తెలుగు మాండలిక పదాల నిఘంటువుని' తీసుకురావడం మా కళాశాలకు, మాకు ఎంతో గర్వకారణం. ఇలాంటి పనులను చేపట్టి చేయిస్తున్న తెలుగు శాఖ వ్యాపకురాలు మా అలివేణి ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

**ప్రొఫెసర్ కే. కరుణా దేవి**

*ప్రిన్సిపల్, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల, ఓ.యూ క్యాంపస్, హైదరాబాద్*

ఆంధ్ర మహిళ సభ కళాశాల తెలుగు అధ్యాపకులు కేవలం తరగతి గది పాఠాలు మాత్రమే కాకుండా విద్యార్థినులకు పరిశోధన మాధ్యమంలో కొత్త కొత్త మార్గాలను సూచిస్తూనే ఉన్నారు. గ్రామాలకు వెళ్లి ఆ ఊరి ప్రత్యేకతలను సేకరించడమే కాకుండా గ్రామ నామాలు, సామెతలు, పొడుపు కథలు, అన్నింటిపై ప్రాజెక్టు రూపంలో చేయించడం జరిగింది. ఇప్పటికే కొన్ని పుస్తకాలు కూడా వెలుగులోనికి తీసుకొని వచ్చారు. మిగిలినవి కూడా వెలుగులోనికి రాబోతున్నాయి.

ప్రస్తుతం ప్రథమ, ద్వితీయ, తృతీయ, సంవత్సర విద్యార్థినులు చేసిన మహోన్నతమైన, పరిశోధనాత్మకమైన, కృషి 'తెలంగాణ తెలుగు పదాల సేకరణ' విద్యార్థినులు వారి వారి గ్రామాల్లో ఒక్కొక్కరు కనీసం 50 వాడుక పదాలను సేకరించి వీటన్నిటిని అకారాతి క్రమంలో అమర్చి నిఘంటు శోభను సమకూర్చారు. ఈ నిఘంటువు ద్వారా తెలంగాణ సమాజానికి ఖచ్చితంగా నూతన నిఘంటువు అందినట్లే. విద్యార్థులకు మార్గదర్శనం చేస్తున్న తెలుగు అధ్యాపకురాలు శ్రీమతి అలివేణి గారు, వారి బృందానికి అభినందనలు.

**ఆచార్య సాగి కమలాకర శర్మ**

అధ్యక్షులు, తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయం

తెలుగు శాఖ చేసే ప్రతి పనిని ఎప్పటికప్పుడు అభినందించాల్సిందే, ఎందుకంటే 'కవితలు, కథలు సామెతలు, పొడుపు కథలు, ఎన్నింటినో సేకరించడం దాన్ని ఒక తరానికి ఉపయోగపడే విధంగా ముద్రించి భద్రపరచడం ఎంతో ప్రశంసనీయం. బ్రతుకుదెరువు కోసం ఆంగ్లం వైపు వెళ్తూ తెలుగును మరిచిపోతున్న క్రమంలో ఇలాంటి తెలుగు పదాలను సేకరించిఒక దగ్గర చేర్చి 'నిఘంటువు' రూపంలోతేవడం గమనార్హం దాన్ని ముద్రించి రాబోయే తరాలకు అందించాలనే ఆలోచనకు సంతోషిస్తూ, తెలుగు శాఖ ఆధ్యాపకరాలైన మా అలివేణిని అభినందిస్తున్నాను.

**డాక్టర్ జె. సరిత**

*వాణిజ్య శాస్త్ర శాఖ అధిపతి, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల, ఓయూ క్యాంపస్, హైదరాబాద్*

ఈ తెలంగాణ మాండలిక పదాల నిఘంటువు తేవడం వలన విద్యార్థినిలకు కూడ తెలియని పదాలను తెలుసుకునే ప్రయత్నం దీనివలన జరుగుతుంది. తెలంగాణ భాష సంస్కృతిని కాపాడుకోవడంతో పాటు సమాజ అభివృద్ధిలో కూడా ఉపయోగకరంగా ఉంటుంది.

**జి. హిమబిందు**

అర్ధశాస్త్ర శాఖాధిపతి, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్ ఎండ్ సైన్స్ మహిళా కళాశాల, ఓయూ క్యాంపస్, హైదరాబాద్

ISBN 978-93-343-8017-0

ఈ నిఘంటువు తేవడానికి అలివేణి మేడం కృషి, పట్టుదల సంకల్పంతో చేసే ఈ ప్రయత్నానికి అభినందనలు తెలియజేస్తున్నాను.

**వి. రాధిక**

*కామర్స్ అండ్ మేనేజ్మెంట్ అధ్యాపకురాలు, ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ అండ్ సైన్స్ మహిళా కళాశాల, ఓయూ క్యాంపస్, హైదరాబాద్*

తెలంగాణ పద నిఘంటువు ● (ఆంధ్ర మహిళా సభ డిగ్రీ విద్యార్థినుల సంకలనం)

# తెలంగాణ పద నిఘంటువు

(ఆంధ్ర మహిళా సభ డిగ్రీ విద్యార్థినుల సంకలనం)

2024-2025



సంపాదకులు

**అలివేణి మబ్బు**

**తెలుగు శాఖ**

**ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ & సైన్స్ మహిళా కళాశాల**

ఉస్మానియా యూనివర్సిటీ, హైదరాబాద్

# నివేదిక

తేదీ-16-10-2025. గురువారం రోజున తెలుగు శాఖ వారు “తెలంగాణ పద నిఘంటువు” ను ఆవిష్కరించడం జరిగింది. ఈ “తెలంగాణ పద నిఘంటువు” సంపాదకులు ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్& సైన్స్ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు M. అలివేణి గారు. తెలంగాణ లో కనుమరుగు అవుతున్న పదజాలాన్ని భవిష్యత్తు తరాలకి అందజేయాలని సంకల్పించుకున్న సంకల్పానికి సాక్ష్యమే ఈ “తెలంగాణ పదనిగఘంటువు”. సుమారు 500 మంది విద్యార్థులు తమ గ్రామాల నుండి వ్యవహారికంలో ఉన్నటువంటి పదాలు ప్రస్తుతం అంతరించబోయే దశలో ఉన్నటువంటి పదజాలాన్ని సేకరించ సేకరించమని ఒక అసైన్మెంట్ పనిగా విద్యార్థులకు ఎం అలివేణి గారు ఇవ్వడం జరిగింది. అలా సేకరించినటువంటి పదాలకు ఒక పుస్తక నిర్మాణాన్ని ఇవ్వటం జరిగింది. అదే ఈ “తెలంగాణ పదనిఘంటువు”. 16-10-2025 గురువారం రోజున ఆంధ్ర మహిళా సభ ఆర్ట్స్ & సైన్స్ కళాశాల వేదికగా పుస్తకాన్ని ఆవిష్కరించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పుస్తక ఆవిష్కర్త ప్రముఖ సినీ గేయ కవి డా|| సుద్దాల అశోక్ తేజ గారు రావటం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ & సెక్రెటరీ CH. V సాయిప్రసాద్ గారు, ప్రిన్సిపల్ ప్రొ|| K. కరుణాదేవి గారు, వైస్ ప్రిన్సిపల్ ప్రొ|| Y. వసుంధర గారు, IQAC కోఆర్డినేటర్ ప్రొ|| A. ప్రమీల గారు, కళాశాల తెలుగు అధ్యక్షులు M. అలివేణి గారు, తెలుగు అధ్యాపకురాలు A. కీర్తన, అలాగే అధ్యాపక బృందంతో పాటుగా అధిక సంఖ్యలో విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు. ముఖ్య అతిథి డా|| సుద్దాల అశోక్ తేజ గారు “తెలంగాణ పదనిఘంటువు” గురించి మాట్లాడుతూ ఈ పుస్తకం ఎంతో విలువైనదని, భవిష్యత్తు తరానికి సంపద వంటిదని కొనియాడుతూ, ఈ “తెలంగాణ పద నిఘంటువు” ను ఒక “తెలంగాణ ఇంటి తరగనిగని “గా పేర్కొనటం విశేషం.

అలాగే కళాశాల బృందం వారు తెలుగు అధ్యక్షులు చేసినటువంటి కృషిని కొనియాడుతూ అభినందనలు తెలియజేశారు. ఈ పుస్తకం పై విద్యార్థులు మాట్లాడుతూ పుస్తకంలో వారు భాగమైనందుకు ఆనందాన్ని తెలియజేస్తూ అలాంటి అవకాశాన్ని కల్పించిన తెలుగు అధ్యక్షులు M.అలివేణి  గారికి కృతజ్ఞతలు తెలియజేశారు. చివరగా కార్యక్రమ  జాతీయ గీతం తో ముగించడం జరిగింది.













FOR WOMEN
Andhra Mahila Sabha
ARTS & SCIENCE COLLEGE FOR WOMEN
(AUTONOMOUS)
ANDHRA MAHILA SABHA
ఆంధ్ర మహిళా సభ

